క్లుప్తంగా

వసతి గృహాల తనిఖీ

మునగాల : మండల కేంద్రంలోని కస్తూర్బా, మోడల్ స్కూల్, బీసీ బాలుర, ఎస్సీ బాలుర, ఎస్సీ బాలికల వసతి గృహాలను గురువారం రాత్రి జెడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలసి వారు భోజనం చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాల మినహా మిగతా వసతిగృహాల్లో వార్డెన్లు అందుబాటులో లేరని తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు.

ఫొటోగ్రాఫర్‌కు ఆర్థికసాయం


చెక్కు అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

నేరేడుచర్ల : పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ ఇంజమూరి మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. గురువారం తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల రాష్ట్ర అసోసియేషన్ నుంచి మంజూరైన రూ.10 వేల ఆర్థికసాయాన్ని అసోసియేషన్ నాయకులు మధు ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం ఫొటో టెక్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూసుకుంట్ల లాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి బండారు లాలు, జిల్లా మీడియా ఇన్‌చార్జ్ నగేష్, లక్ష్మణరావు, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, నర్సింహాచారి, రవి, చరణ్, సందీప్ ఉన్నారు.

జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి


విద్యార్థుల నృత్య ప్రదర్శన

కోదాడరూరల్ : సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా ఉంటూ మార్గదర్శనం చేయాలని ఎస్‌ఆర్‌ఎస్ కళాశాల చైర్మన్ వడ్డె రాజేష్‌చౌదరి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎస్ ఇంటర్మీడియట్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్‌లకు ఇచ్చిన వెల్‌కమ్ పార్టీలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, వైస్ ప్రిన్సిపాల్ జీవీ, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

మునగాల : తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విప్లవ స్వాగతం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంధ్య, శైలజ, వెన్నెల, మానస, పవన్, వినయ్, మహేష్, గోపి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలి


మొక్క నాటుతున్న ఎంవీఐ జిలానీ

కోదాడరూరల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోదాడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జిలానీ అన్నారు. గురువారం కోదాడ పట్టణ పరిధిలోని మైహోం ఎస్టేట్ కార్యాలయంలో సంస్థ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో ఆయన పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ కోదాడ మేనేజర్ చెరుకు అశోక్, భాస్కర్, ముత్యాలు, విష్ణువర్ధన్‌రావు, బాలు, ప్రవీణ్, ఎంవీఐ సిబ్బంది ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం : గుర్తు తెలియని వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్ కోరారు. గురువారం నడిగూడెం పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత కొద్ది రోజులుగా మండలంలోని గ్రామాల్లో రహదారుల వెంట నలుపు, ఎరుపు దుస్తులు ధరించిన వ్యక్తులు బైక్‌లపై తిరుగుతూ మహిళల మెడలో బంగారు గొలుసులు చోరీ చేస్తున్నారని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే 100కు లేదా 97126 86049 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ


మోతెలో రైతు రుణమాఫీ సంబరాల్లో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, పక్కన ఎమ్మెల్యే పద్మావతి


హుజూర్‌నగర్ : రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మోతె : అర్హులైన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. గురువారం మోతె మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ వేడుకల్లో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 16,864 మంది రైతులకు రుణమాఫీ జరుగుతుందన్నారు. రుణమాఫీలో ఏమైన సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ.. జిల్లాలో 56, 217 కుటుంబాలకు మొదటి విడతలో రూ.292.98 కోట్ల రుణ మాఫీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం 14 మంది లబ్ధిదారులకు వారు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఆర్డీఓ సూర్యనారాయణ, ప్రత్యేక అధికారి సీతారాంనాయక్, తహసీల్దార్ సంఘమిత్ర, ఏఓ అరుణకుమారి, ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ గుర్వారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కీసర సంతోష్‌రెడ్డి, పుల్లారావు, చిన వెంకటరెడ్డి, మధుసుదన్ రెడ్డి, నూకల మధుసుదన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తూ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం కోదాడ మండలంలోని కాపుగల్లు రైతు వేదికలో నిర్వహించిన రుణమాఫీ సంబరాల్లో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నంబూరి సూర్యం, కొత్త గుర్వయ్య, మాజీ జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, ఏఓ పాలెం రజిని, ఇర్ల సీతారాంరెడ్డి, వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ రాంచందర్‌రావు, ఏఈఓలు, రైతులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని రైతు వేదికలో గురువారం రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. తొలుత కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఆర్డీఓ శ్రీనివాసులు, డీటీ కమలాకర్, ఏఓ స్వర్ణ, ఏఈఓలు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

దొండపాడులో...

చింతలపాలెం మండలంలోని దొండపాడు రైతు వేదికలో గురువారం రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు న్యాయం

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు న్యాయం జరుగుతుందని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. గురువారం పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు కస్తాల శ్రావణ్, గల్లా వెంకటేశ్వర్లు, అజీజ్ పాషా, జక్కుల మల్లయ్య, చింతకాయల రాము, కారింగుల వెంకన్న, జక్కుల శంబయ్య, జక్కుల వీరయ్య, చప్పిడి సావిత్రి, శకుంతల, రజిత, సుబ్బరాజు, సైదా మేస్త్రి, రామరాజు, ముక్కంటి, చిన్నం శ్రీను రైతులు పాల్గొన్నారు.

కిసాన్ సెల్ ఆధ్వర్యంలో..

మునగాల : రైతు రుణమాఫీ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ నేతృత్వంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి, మాతంగి బసవయ్య, ఉప్పుల జానకిరెడ్డి, కాసర్ల శ్రీనివాస్, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కాలె సామియేలు, సుంకర పిచ్చయ్య, జిల్లేపల్లి శ్రీను, నలబోలు సతీష్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ మండలంలోని కలకోవలో కాంగ్రెస్ మండల నాయకుడు మండవ చంద్రయ్య నాయకత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండవ సత్యనారాయణ, నాయకులు పనస పెద్ద శ్రీను, వడిగ కనకయ్య, మండవ అరుణ, వడిగ రమేష్, మండవ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ గురువారం మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులు, రైతులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సును వీక్షించారు. మండల వ్యాప్తంగా 2,583 మంది రైతులకు రూ.లక్షలోపు రుణమాఫీ లిస్ట్ తమ శాఖకు అందిందని ఏఓ బి.అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి ఎస్.భూపాల్ రెడ్డి, ఏఈఓలు నాగు, ఉప్పయ్య, భవాని, ముస్తఫా, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో గల రైతు వేదికలో గురువారం రుణమాఫీ సంబరాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు వేదిక ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీదేవి, ప్రత్యేకాధికారి శంకర్, ఎంపీడీఓ లక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌వీ.సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మాజీ జెడ్పీటీసీ మాళోతు బుజ్జి మోతీలాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, నరసింహారావు, జ్యోతి, ఉపేందర్ రావు, శేషురెడ్డి, బూపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సుబ్బు, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని తిలకించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్, తహసీల్దార్ హేమామాలిని, ఎంపీడీఓ ఇమామ్, ఇన్‌చార్జ్ ఏఓ బుంగ రాజు, ఎంపీఓ దుర్గా ప్రసాద్, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, సహకార సంఘం చైర్మన్లు కొల్లు రామారావు, గోసుల రాజేష్, ఏఈఓలు పిచ్చయ్య, మౌనిక, రేష్మా, వినోద్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చిలుకూరు : ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంపై చిలుకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ద్వారా సీఎం ప్రసంగాన్ని అధికారులు, రైతులు తిలకించారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మండల ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్, తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, వ్యవసాయాధికారి శ్రీధర్, ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష, స్వాతి, కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, హనుమంతరావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మఠంపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ ప్రాంభించడాన్ని హర్షిస్తూ గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను అధికారులు, రైతులు వీక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, గుండా బ్రహ్మ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు రామచంద్రయ్య, బాబునాయక్, సీపీఐ మండల కార్యదర్శి పున్నయ్య, నాయకులు గురువయ్య, మహేష్‌గౌడ్, కృపానందం, రాయలు, రామిరెడ్డి, సక్రు, వీరబాబు, శౌరి, చంద్రయ్య పాల్గొన్నారు.

మేళ్లచెరువు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన రుణమాఫీ ప్రారంభాన్ని మేళ్లచెరువు మండలంలోని రామాపురం గలో రైతువేదికలో గురువారం అధికారులు, రైతులు వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. మండలంలో మొదటి విడత లక్ష రుణమాఫీలో 2127 మంది లబ్ధి పొందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పద్మ, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఖాజా అస్గర్ అలీ, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీఓ గోపి, ఏఈఓ వీరనాగరాజు, అన్నపూర్ణ, దుర్గాభవాని రైతులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : రైతు రుణమాఫీని హర్షిస్తూ మండలంలోని దిర్శించర్ల రైతు వేదిక వద్ద గురువారం రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వీక్షించారు. ఆదేవిధంగా నేరేడుచర్లలోని ప్రధాన కూడళ్లలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత, తహసీల్దార్ సైదులు, మండల ప్రత్యేక అధికారి మోహన్‌బాబు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ఏఓ జావేద్, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, మాజీ జెడ్పీటీసీ నర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్లు మలిగిరెడ్డి వెంకటరమణారెడ్డి, శాఖమూరి శ్రీకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడులో గురువారం రైతు రుణమాఫీ సంబరాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కటకం వేణు, సత్యనారాయణరెడ్డి, కోడి మల్లయ్య, వెంకటేశ్వర్లు, ఆవుల నాగయ్య, మట్టయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.


చిలుకూరులోని రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న అధికారులు, రైతులు


పాలకవీడు : గుడుగుంటపాలెంలో..


నడిగూడెం రైతు వేదికలో..


మఠంపల్లి: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మేళ్లచెరువు : రామాపురంలో..


మునగాల : రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, రైతులు

'పది' లో స్టేట్ ర్యాంక్

- రీ వెరిఫికేషన్‌లో పెరిగిన మార్కులు


సంజయ్

నేరేడుచర్ల : పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనంలో జరిగిన తప్పిదంతో స్టేట్ ర్యాంకు కోల్పోయిన తమ పాఠశాల విద్యార్థి సంజయ్ రీవెరిఫికేషన్‌లో స్టేట్ ర్యాంకు సాధించినట్లు నేరేడుచర్ల శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి గురువారం తెలిపారు. గతంలో తెలుగులో 80 మార్కులకు గాను 77 మార్కులు రావాల్సి ఉండగా 57 మార్కులు వేశారని, దీంతో 9.7 జీపీఏకు పరిమితమయ్యాడని తెలిపారు. గురువారం విడుదలైన రీ వెరిఫికేషన్ ఫలితాల్లో తెలుగులో 10/10 జీపీఏ సాధించి పదవ తరగతిలో స్టేట్ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

తండాల్లో తీజ్ సందడి


గోధుమనారు బుట్టలతో గిరిజన యువతులు, బాలికలు

మఠంపల్లి : మండలంలోని చెన్నాయిపాలెం, కిందితండాల్లో గిరిజనులు తీజ్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన కులపెద్ద ఇంటి వద్ద బుట్టల్లో పెంచిన గోదుమ నారును యువతులు, బాలికలు ఎత్తుకుని ఆడిపాడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భూక్యా నీలా మంజీనాయక్, మాలోతు శ్రీనుజ్యోతి, తులసీరామ్‌నాయక్, రవీందర్, మేఘానాయక్, వీరన్న, బుజ్జి, మగదానాయక్, బాలు, శంకర్, సక్రు, ఆంజనేయులు, గిరిజన యువతులు, బాలికలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్యసేవలు

మునగాల : మండలంలోని తాడువాయిలో రేపాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరం గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా రేపాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.శ్రీశైలం, తాడువాయి పల్లెద వాఖానా వైద్యాధికారి డా.వైష్ణవిలు మాట్లాడుతూ.. వారం రోజులుగా వైద్యసేవలు అందిస్తుండడంతో గ్రామంలో విషజ్వరాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. గురువారం వైద్యశిబిరంలో 37 మంది పేర్లు నమోదు చేసుకోగా ఒకరికి జ్వరం లక్షణాలు ఉన్నాయని, ఇప్పటివరకు 12మంది జ్వరంతో బాధపడుతున్నారని, నేటివరకు 8 డెంగీ కేసులు నమోదు కాగా, ఒకరిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి పంపినట్లు వారు తెలిపారు. శిబిరంలో డా.వినయ్‌కుమార్, పీహెచ్.ఎన్ శారద, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, లింగయ్య, ఏఎన్ఎంలు సంగెపు సుచరిత, మమత, నరసమ్మ, లలిత, ఆశావర్కర్లు మరియమ్మ, మయూరి, నాగమణి, రమణ, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

చిలుకూరు : ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లులు అన్నారు. గురువారం చిలుకూరు మండలంలోని నారాయణపురంలో జరిగిన సీపీఐ సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలాన్ని పెంచుకోవాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల జిల్లా బాధ్యుడు కొండా కోటయ్య, రెమిడాల రాజు, నాయకులు నంద్యాల రామిరెడ్డి, కందుకూరి వెంకటి, మీసాల శ్రీను, కీసర కొండలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ఊరేగింపు


ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతిష్ఠించబోయే స్వామివార్ల విగ్రహాలను గురువారం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. అయ్యప్పస్వామి విగ్రహంతో పాటు దేవతామూర్తుల కాంస్య విగ్రహాలకు ముందుగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు హారతులతో స్వాగతం పలికారు. కాగా, పట్టణానికి చెందిన గోపిరెడ్డి కుమారుడు కొణతం కృష్ణారెడ్డి ఆలయ నిర్మాణానికి స్థలం ఇచ్చారు. కోటిన్నర రూపాయల దాతల సహకారంతో ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, ఎస్ఐ రవీందర్‌నాయక్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూళిపాల ధనుంజయనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు కొణతం కృష్ణారెడ్డి, నాగండ్ల శ్రీధర్, పూర్ణచంద్రారెడ్డి, సురేష్, రాచకొండ రాంమోహన్‌రావు, దుర్గారావు, చిట్యాల శ్రీను, చిన్నపల్లి శ్రీను, కొణతం ఆదిరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరమణరెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వీరయ్య, రామకోటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ


మేళ్లచెరువు : స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న జువారి పరిశ్రమ ప్రతినిధులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో గురువారం నోట్ బుక్స్, పెన్సిళ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శి సైదిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మనాన్నల ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మునగాల : మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త లకుమారపు వరప్రసాద్ తన సతీమణి రత్నమాల జ్ఞాపకార్థం అమ్మనాన్నల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మునగాలలోని రెండు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

జువారి సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో..

మేళ్లచెరువు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జువారి సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ హెచ్ఆర్ హెడ్ పద్మాసింగ్ పాటిల్ మాట్లాడుతూ తమ సంస్థ సీఎస్ ర్ ఫండ్ ద్వారా నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాములు, లైసన్ మేనేజర్ కరణం లుగేంద్ర పిళ్లే, ఉపాధ్యాయులు మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు


నేరేడుచర్ల : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న సీఐ చరమంద రాజు


మునగాల : మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రామకృష్ణారెడ్డి

నేరేడుచర్ల : యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. గురువారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు బానిసైతే వచ్చని జీవితం నాశనం అవుతుందన్నారు. ఎస్ఐ రవీందర్‌నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ గుడిపాటి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మునగాల : ప్రతిఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మునగాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఆయన సైబర్ నేరాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా, ఏటీఎం, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. సైబర్ నేరాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, ఏఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెడు వ్యసనాల బారిన పడొద్దు

మేళ్లచెరువు : యువత చెడు వ్యసనాల బారిన పడొద్దని ఎస్ఐ.పరమేష్ సూచించారు. గురువారం మేళ్లచెరువు లోని అభ్యాస్ విద్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కా వంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

నడిగూడెం : డ్రగ్స్, గంజాయికి అలవాటు పడొద్దని నడిగూడెం ఎస్ఐ జి.అజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో..

చింతలపాలెంలోని హైస్కూల్‌లో గురువారం మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ సైదిరెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా సూర్యనారాయణ

హుజూర్‌నగర్ : అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా హుజూర్‌నగర్‌కు చెందిన కొప్పోజు సూర్యనారాయణ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న తనను ఢిల్లీలో జూలై 16, 17 తేదీల్లో జరిగిన అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు గురువారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

మునగాల : మండలంలోని కృష్ణానగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును గురువారం గ్రామపెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ, పాఠశాల చైర్మన్ మంగమ్మ, గ్రామపెద్దలు వి.లింగారెడ్డి, లింగయ్య, బాలు, శ్రీశైలం, రాఘవరెడ్డి, రామిరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, రామయ్య, థామస్, వెంకటరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.